RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 167 పేజీలు: 08మంగళవారం02డిసెంబర్2025



## ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారిని

# సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి

**ప్రజా గొంతుక డెస్క్** మీరు ఒక్క ఓటు వేస్తే ఇన్ని సమస్యలు తీరాయి. 2023లో ఊరు గెలిచాం. ఇప్పుడు రచ్చ గెలవాలి. ఇంకా పదేళ్లు ఉంటే అన్నీ చేయొచ్చు. ప్రభుత్వం కాళ్ల కింద కట్టె పెట్టే వారిని సర్పంచ్‌గా చేస్తే ఊరు దెబ్బతింటది. గ్రామ అభివృద్ధి కోసం ఆలోచించే వారికి ఓట్లు వేయాలి. ఎవరి మాటలో నమ్మి ఓట్లు వేస్తే గోస పడాల్సి వస్తుంది. ఈ ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారిని సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. మన సమస్య తెలిసి పరిష్కరించే వారిని ఎన్నుకోవాలి..' అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.





# 7న బిజెపి మహాధర్నా

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్ లోవిలువైన పారిశ్రామిక భూములను రియల్ఎస్టేట్సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు

# దిత్వా ఎఫెక్ట్....

## ఎగిసిపడుతున్న అలలు

ప్రజా గొంతుక డెస్క్ బంగాళాఖాతం మరియు దానికి ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల మీదుగా నున్న తీవ్ర వాయుగుండం ( నిన్నటి దిత్వా తుఫాను అవశేషము ) క్రమంగా బలహీనపడుతోందిబంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి





# ప్రతి స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్ తప్పనిసరి



ప్రజా గొంతుక డెస్క్ కేంద్రం ఇవాళ స్మార్ట్ ఫోన్ తయారీ సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది.మొబైల్ ఫోన్ల తయారీ సంస్థలు వాటిని తయారు చేసినప్పుడే కేంద్రం తయారు చేసిన యాప్ సంచార్ సాథీని తప్పనిసరిగా వాటిలో ప్రీలోడ్ చేసి ఇవ్వాలని కేంద్ర టెలికాం శాఖ తాజా నిబంధన విధించింది. సైబర్ నేరాల్ని ఎదుర్కొనేందుకు వీలుగా కేంద్రం తయారు చేసిన సంచార్ సాథీ యాప్ ను కొత్తగా తయారు చేసే ప్రతీ ఫోన్ లోనూ ప్రీలోడ్ చేసి అమ్మాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. 90 రోజుల్లోగా తమ ఆదేశాలు అమలు చేయాలని కంపెనీలకు సూచించింది.యాప్ ను ప్రీలోడ్ చేసి ఫోన్లు అమ్మే విషయంలో ఇతర కంపెనీలతో పెద్దగా ఇబ్బంది లేకపోయినా అమెరికాకు చెందిన ఆపిల్ మాత్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది

# వైసీపీ చాలా ప్రమాదకరం



ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ ఎంతో ప్రమాదకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టేశారని దానిని బట్టి చూస్తే ఆ పార్టీ ఆలోచనలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఆ తరహా నేరాలు రాష్ట్రంలో నడిపిస్తున్నారని ఆయన వైసీపీ మీద విమర్శలు చేశారు.చంద్రబాబు హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 డిసెంబర్2025

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ద్వారా 43వ సారి ప్లేట్లెట్స్ దానం చేసిన మిర్యాలగూడ వాసి..... మహమ్మద్ షారోజ్

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01 నల్లగొండ లోని రివర్ నిమ్స్ హాస్పిటల్ లో. నల్లగొండ పట్టణం కి చెందిన శ్రీనివాస్ అనే పెషేంట్ కొరకు అత్యవసరంగా చాలా అరుదైనా బిపాజిటివ్ ప్లేట్లెట్స్ కావాలని నల్లగొండ పట్టణం కి చెందిన నా మిత్రుడు సంజు నాకు కాల్ చేయడం జరిగింది . నేను వెంటనే స్పందించి మిర్యాలగూడ నుండి నల్లగొండ కి రాత్రి సమయంలో బైక్ పై మహమ్మద్ షారోజ్ నల్లగొండ వెళ్ళి రక్ష బ్లడ్ బ్యాంక్ లో 43వ సారి బిపాజిటివ్ ప్లేట్లెట్స్ డొనేట్ చేయడం జరిగింది.





## హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోచైర్మన్కంబాలనరసయ్య నిరుపేదలకు దుప్పట్లో పంపిణి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం చంద్రవెల్లి గ్రామంలో ఆదివారం రోజున హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల నరసయ్య చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు వృద్ధులకు దుప్పట్లను పంచినారు ట్రస్ట్ చైర్మన్ కంబాల నరసయ్య మాట్లాడుతూనాకు ఉన్న సంపదనలో నలుగురి కి సహాయపడాలని మంచి ఉద్దేశంతో ఈ ట్రస్టు నిర్వహించడమైనదని దీనిని రాజకీయాలకు అతీతంగా రంగు పూయకుండా సేవ చేయాలనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించబడినదని నాకు తోచిన సహాయం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహంకాళి జాదు కంబాల చందుతదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు గోగర్ల ఎర్రక్క కాదాసి కళావతి హేమావతి ఐలమ్మ కంబాల రాజం తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు



## ప్రభుత్వ నిర్లక్ష్యంపై జర్నలిస్టుల గర్జన పోస్టర్ ఆవిష్కరణ




కుత్బుల్లాపూర్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక )తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్‌లోని మాసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారీ ధర్నా జరగనుంది. ఈ ధర్నా కు సంబందించిన పోస్టర్ ను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో యూనియన్ అధ్యక్షులు గోలిపల్లి దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, ప్రధాన కార్యదర్శి రెడ్డెబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు సలహాదారులు గుంటూరు శేఖర్ తో కలిసి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని, గత 12 సంవత్సరాలుగా జర్నలిస్టుల జీవితాలు ఏ మాత్రం మెరుగుపడలేదని ఆరోపించారు.జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లలో అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులు జారీ చేయడం, ఆరోగ్య బీమా పథకాన్ని పునరుద్ధరించడం, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, వృత్తి కమిటీలను ఏర్పాటు చేయడం, సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ఆదుకోవడం వంటివి ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర అసంతృప్తి నెలకొనడంతో, ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలని నిర్ణయించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను సాధించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణతో పాటు యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగు తుందన్నారు. పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి శర్మ, వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు కల్కి మూర్తి, పత్రాల సురేష్ గౌడ్, జర్నలిస్టులు సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రవీణ్, సైదులు, సంతోష్, రాజిరెడ్డి, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగబాబు, నవీన్, అన్వర్, కృష్ణ గౌడ్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారుడునామినేషన్ దాఖలు చేసిన వేళ...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:01
నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అంజాద్ ఖాన్ అనే నేను నామినేషన్ దాఖలు చేయడం జరిగినది వీరితోపాటు అయుబ్ ఖాన్, ఫెరోస్ ఖాన్, లతీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయితీ ఎన్నికల్లో అభ్యంతరకర. పోస్టులు పెట్టినచో కఠిన చర్యలు తప్పవు రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ సోమవారం పట్టణ ఎస్సై జి రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ సర్పంచ్ వార్డు సభ్యులకు సంబంధించిన ఎలక్షన్లు జరుగుతున్న సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని ఎట్టి పరిస్థితుల్లో ఎవరైనా ఎదుటి వ్యక్తుల మనోభావాలు దెబ్బ తీసేటట్లు అసభ్యకరమైన పోస్టులు సోషల్ మీడియా ద్వారా పెట్టిన ఇతర వర్గాల మధ్య చిచ్చు రేగే విధంగా ఎలాంటి అసభ్యకరమైన మాటలు మాట్లాడిన వారి పైన చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల సమయంలో వారిపైన ఎలక్షన్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విధంగా నమోదైన ఎలక్షన్ కేసులు ఈ ఎలక్షన్స్ అయిపోయినా కూడా పోలీస్ స్టేషన్ రికార్డులో ఉంటాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులు చెప్పిన నియమాలు పాటించాలన్నారు. ప్రచార కార్యక్రమాలు చేసేటప్పుడు సంబంధిత అధికారుల నుండి పర్మిషన్ తీసుకున్న తర్వాతేనే ప్రచారం చేయాలని గ్రామపంచాయతీ ఎలక్షన్ పార్టీలకు అతీతంగా జరుగుతాయని వ్యక్తిగత విమర్శలు చేసుకోకూడదు అని పేర్కొన్నారు



## సైన్స్ ఫెయిర్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి బి. రాజేందర్ మరియు గైడ్ టీచర్లను సన్మానించిన హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 డిసెంబర్ 2025. ఈనెల 28 29 30 తేదీలలో తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ మ్యానీక్ బాల వైజ్ఞానిక ప్రదర్శన సైన్స్ ఫెయిర్ లో చెన్నారావుపేట మండలం జల్లి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల నుండి పవర్ జనరేటర్ యూజింగ్ మ్యాగ్నెటిక్ రిపాల్సన్ ఫోర్స్ అనే ప్రాజెక్టు గ్రీన్ ఎనర్జీ సబ్ తీమ్ నందు బోడ రాజేందర్ 10వ తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి కి ఎంపికైన సందర్భంగా హ్యూమన్ రైట్స్ జిల్లా కమిటీ డిస్టిక్ సెక్రెటరీ సంఘం రమేష్, చెన్నారావుపేట మండల ప్రెసిడెంట్ నరేష్ , సెక్రటరీ తిలక్ గార్లు ఇన్చార్జి హెడ్మాస్టర్ శ్రీ పి జగన్మోహన్ గారి అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి బి రాజేందర్ ను గైడ్ టీచర్స్ శ్రీ జి లక్ష్మయ్య, శ్రీ పి వెంకటేశ్వరరావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సంగె%శీ% రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి ఉపాధ్యాయులు చెప్పే చదువుతోపాటు కో కరుక్యులర్ యాక్టివిటీస్ , ఆటలు, పాటలు, డాన్స్, నాటికలు మరియు సైన్స్ సబ్జెక్టులో ఉన్నటువంటి ప్రయోగాలు, ఎక్స్పెరిమెంట్స్ చేస్తూ మంచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని, క్రమశిక్షణ కలిగి చదువులో ముందుండాలని తెలియజేశారు. పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ రాజేందర్ ను స్పూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్థానికల సంస్థల ఎన్నికల్లో



గెలుపే లక్షంగా పని చెయ్యాలిప్రజా గొంతుక ప్రతినిధిజి రమేష్ నాయక్డిసెంబర్ 018 వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న గౌరగళ్ళ రాజుచిల్పూర్ కొండాపూర్ గ్రామం లో జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ స్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించిఅధికార పార్టీకి బుద్ధి చెప్పాలని 8 వ వార్డు అభ్యర్థి గౌరగళ్ళ రాజు యువకులను కోరారు యువత అభ్యర్థుల గెలుపే లక్యంగా అలాగే ప్రతి కార్యకర్తలు నాయకులు పనిచేయాలి గ్రామం లో ఉన్న 10 వార్డుల సభ్యుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు గెలిచినా తర్వాత గ్రామం లో సోలార్ ఎలక్ట్రికల్ లైట్లను అలాగే సీసీ కెమెరా తన సొంత డబ్బులతో పెట్టిస్తాను అని హామీ ఇచ్చారు




## బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్

సిఐ మధిర రూరల్.....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుగ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలోని స్థానిక పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు సమాచారం తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికలలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీస్ పెట్రోలింగ్ తో పాటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## మధిర ఎర్రుపాలెం ఆర్ బి రోడ్డు పక్కన భగీరథ పైపు లీక్... రెండు నెలలుగా నీరు వృథా



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఇల్లెందులపాడు ఇండియన్ ఆయిల్ బంక్ దగ్గర భగీరథ పైప్ పగిలిన%ా% అధికారులు నిర్లక్ష్యం.రెండు నెలలుగా వేల లీటర్ల నీరు నష్టం ం చర్యలు లేవంటూ ప్రజల ఆగ్రహంమిషన్ భగీరథ పైపు లీక్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ స్థానికుల డిమాండ్.మధిర నుంచి ఎర్రుపాలెం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పక్కన ఇండియన్ ఆయిల్ బంక్ (కళ్యాణపు పుల్లారావు బంక్) సమీపంలో మిషన్ భగీరథ పైపు తీవ్రంగా లీక్ అవుతూ రెండు నెలలుగా వృథాగా నీరు పోతున్నా, సంబంధిత యాజమాన్యం మాత్రం పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ప్రతిరోజూ వేల లీటర్ల స్వచ్ఛమైన తాగునీరు రోడ్డుమీద గల్లంతవుతుండగా గ్రామస్థులు పలు మార్లు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నీరు కొరత సమస్యలు ఎదురవుతున్న ఈ కాలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమైన పథకంలో ఇలా నిర్లక్ష్యం చోటుచేసుకోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. వెంటనే మిషన్ భగీరథ అధికారులు వచ్చి పైపును మరమ్మతు చేసి, వృథా నీటి ప్రవాహాన్ని ఆపి ప్రజలకు నమ్మకం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







## ఆదరణ సేవా ఫౌండేషన్ లో అమన్ జన్మదిన వేడుక

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల కాలేజీ రోడ్ లో గల ఆదరణ సేవా ఫౌండేషన్ నందు గ్రామీణ వైద్యులు కాంగ్రెస్ పార్టీ ఎరుపాలెం మండలం నాయకులు మరియు నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ కోటేశ్వరి దంపతుల కుమారుడు అమన్ జన్మదిన వేడుకను వృద్ధుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నా కుమారుని జన్మదినం ఇలా వృద్ధుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఏసు నవశకం ఎర్రుపాలెం మండలం ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు నాగమణి, సకినవీడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ప్రభావతి బుజ్జి చింతరాల శ్రీనివాసరావు స్వాతి కొత్తపల్లి బాబురావు మేరమ్మ ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.



## మేడపల్లి లో బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి ప్రతినిధి నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామపంచాయతీ మేడపల్లి గ్రామంలో గ్రామ. బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి గాదెం స్వామి, గాదెం రవి. కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగర వెంకన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల రనిల్ మాజీ ఎంపిటిసి మాలోతు మోహన్ నల్లబెల్లి మండల ఎన్ఎస్ఎస్ ప్రెసిడెంట్ మంద చింటూ, రాంపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు దుగ్యాల సంపత్ రావు,ఆవుల ఐలయ్య ఇట్టబోయిన రాజాలు కన్నెబోయిన రాజాలు కాడబోయిన సదానందం సట్ల ఎల్ల గౌడ్ అక్క పెల్లి రమేష్ కన్నబోయిన సాంబయ్య , కొమురయ్య, శ్రీకాంత్, ఎండి యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు



## వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం

తేదీ/01/12/2025/సోమవారంఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నబిజెపి, బి ఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులుప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి, అందిస్తున్న పథకాలకు ఆకర్షితులై నేడు నందిగామ గ్రామ బీజేపీ అధ్యక్షులు చెట్టుపల్లి విజేందర్, బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మోర్తాల మనోహర్ రావు, బీజేపీ మండల కార్యదర్శి మర్రి నాగరాజు, బీజేపీ నాయకులు గుగులోతు బిక్షపతి, భూక్య ప్రభాకర్, గ్రామ బీజేపీ యూత్ అధ్యక్షులు మేడిపల్లి ప్రవీణ్, కానిగంటి రాజు, దూడల శ్రీనివాస్, చిట్యాల హరికోటి, కానిగంటి అశోక్, తోపాటు మరి కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్, నల్లబెల్లి మండల మాజీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతి రావు, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దురి తిరుపతి రావు, నల్లబెల్లి మండల సీనియర్ నాయకులు సమ్మయ్య నాయక్, నందిగామ మాజీ సర్పంచ్ దూడల సుమన్, మాజీ వార్డు సభ్యులు చిట్యాల సురేష్, భూక్యా భాస్కర్, మూడు స్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట మండలం,ఇటుకాలపెల్లి గ్రామానికి చెందిన సొనబోయిన రాజు,సోనబోయిన కృష్ణ,సొనబోయిన శివకుమార్ గార్లు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీలి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని గ్రహించి బిజెపి పార్టీలో చేరుతున్నారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో యువకులకు ఎక్కువ ప్రాధ్యానత కల్పిస్తూ,వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని అన్నారు..స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి సాధ్యమైతుందన్నారు.స్థానిక ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థుల గెలుపుకై సైనికుల్లా ప్రతి కార్యకర్త పని చెయ్యాలని అన్నారు%ౌ.ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,అచ్చ దయాకర్,పొగాకు విఘ్నేశ్,జూలూరి మనీష్,బానోత్ రమేష్,పల్లకొండ శ్రీను,కార్తీక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ శబరి హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామిపూజ



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01 శ్రీ శ్రీ శ్రీ శబరి హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పూజలో భాగంగా నేడు చర్లపల్లి లో ఆలయ పూజారులు రాబోలు విద్యాసాగర్ గురుస్వామి మరియు ఆలయ చైర్మన్ పిన్నపురెడ్డి నరసింహారెడ్డి మరియు శంకర్ రెడ్డి జాన్ రెడ్డి మరియుశంకర్ రెడ్డి మరియు రామ్ కిషన్ రావు మరియు జాన్ రెడ్డి స్వాములు అందరూ కలిసి 18 వ పడిపూజ అయినటువంటి గుండ్ల శ్రీనివాస్ గురు స్వామికి చిరు సన్మానం,నేడు అభిషేకాలు అర్చనలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భారీ ఎత్తున స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ - జయముఖి కాలేజీ విద్యార్థులు.







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 01 డిసెంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం , ముగ్ధంపురం గ్రామ పరిధిలోని జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నోలాజికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్, ఏఎన్ఎం మంజుల మరియు ఆశ వర్కర్స్ బి. చెంచులక్ష్మి, కె. అనితా సహకారంతో ముగ్ధంపురం గ్రామంలో విశ్వ ఎయిడ్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీ హెచ్ఐవి / ఎయిడ్స్ నిరోధక చర్యలు, సంరక్షణ మరియు మద్దతు గురించి గ్రామస్థులలో అవగాహన పెంచే దిశగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, వాలంటీర్లు మరియు కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ బి. సందీప్ విద్యార్థులను మార్గనిర్దేశనం చేసి, యువత సమాజంలో అవగాహన విస్తరించడంలో, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రోత్సహించడంలో ఉన్న పాత్రను వివరించారు.కార్యక్రమంలో హెచ్ఐవి / ఎయిడ్స్ నిరోధక చర్యలు, ముందస్తు గుర్తింపు, మరియు ఈ వ్యాధి పట్ల ఉన్న తప్పుడు నమ్మకాల తొలగింపు లక్ష్యంగా సమాచారం, కరచాల పత్రాలు , నినాదాలు మరియు బ్యానర్లను పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం సంస్థ యొక్క సామాజిక బాధ్యత మరియు కమ్యూనిటీ ప్రతిబద్ధతను మరింత బలపరుస్తుంది.



## ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన- డాక్టర్ శ్రీకాంత్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఈరోజు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మల్లారం ఆరోగ్య కేంద్రం తల్లాడ నందు ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు డాక్టర్ శ్రీకాంత్ ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో %ూచీవీ% తిరుపతమ్మ ఆశ వర్కర్స్ మేడి ధనలక్ష్మి మేడి కృష్ణకుమారి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .



## గాజులరామారం చౌరస్తా లో పోలీస్ కిష్టయ్య వర్ధంతి కార్యక్రమం

గాజులరామారం డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక ) నా చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని తన ప్రాణాలను కుటుంబాన్ని లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ఆనాడు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగం ఉండి కూడా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు వదిలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందు ఇలాంటి త్యాగధనుల జీవితాలకు కీర్తించేలా ప్రభుత్వం అధికారికంగా (వర్ధంతి, జయంతి )కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజల్లో నుంచి వస్తున్న వాదనలను అంగీకరించాల ని,తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిషయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గాజులరామారం చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారులు ముదిరాజ్ సంఘ నేతల ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## కుత్బుల్లాపూర్ పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన ముదిరాజ్ నేతలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక ) తెలంగాణ రాష్ట్ర మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా ముదిరాజ్ జండా దగ్గర నివాళులు అర్పించారు.రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ.... కిష్టయ్య ముదిరాజ్ కుటుంబానికి టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందించింది అన్నారు.ఈ ప్రభుత్వం ఇప్పటివరకు అమరవీరులను పట్టించుకోలేదని అన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే అమరవీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలన్నారు. కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.... తెలంగాణ కోసమే అమరుడైన పోలీస్ కిష్టయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి అంటే ఇప్పుడున్న యువత స్థానిక ఎన్నికల్లో ముందుకు రావాలి అన్నారు. అమరవీరుడైన తొలి అమరుడు గా ప్రభుత్వం ప్రకటించాలి అన్నారు. తోడేటి సత్యం ముదిరాజ్ మాట్లాడుతూ... తొలి తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ కు నివాళులు అర్పిస్తూ ఆయన ఆశయాలు సాధించాలి అంటే తెలంగాణలో ముదిరాజులు స్థానిక ఎన్నికల్లో సువర్ణ అవకాశాన్ని వదులుకోవద్దని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చారు.అధికారం వల్లనే హక్కులను సాధించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్,నరేందర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, రాములు ముదిరాజ్, తోడేటి సత్యం ముదిరాజ్, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 డిసెంబర్2025





# ధర్మసాగర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి ఇసంపల్లి సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి మోడల్ కాలనీకి చెందిన ఇసంపల్లి సురేఖ రమేష్ సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని గ్రామ ప్రజలకు మేధావులకు, అభ్యుదయ వాదులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, సంఘసంస్కర్తలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు ఆధారంగా గ్రామానికి సేవ చేయడానికి ఇచ్చిన ఈ అవకాశాన్ని బట్టి మొదటగా వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న పారిశుధ్య, నీటి సరఫరా సమస్యలను, కాలనీలల్లోని సీసీ రోడ్ల పునరుద్ధరణకు,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ఆర్థిక సదుపాయాలను అందిపుచ్చుకొని నా సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిది



# మెదక్ లో జరిగే సిఐటియు5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాగొంతుక/ కేసముద్రం /డిసెంబరు/1 సోమవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి లో సిఐటియు అనుబంధ హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్న్ ఆవిష్కరించడం అయినది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం బీహార్ ఎలక్షన్ లో గెలిచిన అనంతరం ఏకపక్ష నిర్ణయాలతో దేశంలోని కార్మిక వర్గాన్ని విచ్చిన్నం చేస్తూ, కార్మికుల శ్రమ దోపిడిని కార్పొరేట్లకు దోచిపెట్టడానికి అడ్డదారిలో తెచ్చిన నాలుగు లేబర్ కోడులను తక్షణమే విరమించుకోవాలన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవద్దన్నారు. 2025 డిసెంబర్ 7 ,8 ,9 తేదీలలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సభాధ్యక్షతన మెదక్ లో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల అధ్యక్షులు కేశ బోయిన సంపత్ పయ్యావుల కొమురయ్య రాజు రవి తండ వీరన్న సారంగం నానబాల అశోక్ అనిల్ గడ్డం వెంకన్న జానీ తార కొండ లక్ష్మి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# మీ ఊరి బిడ్డను ఆశీర్వదించి గెలిపించండి

బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి తాడూరు లలిత లింగస్వామివలిగొండ డిసెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధిమీ ఊరి బిడ్డను నన్ను ఆశీర్వదించి గెలిపించాలని సంగె%శీ%గ్రామ బి ఆర్ ఎస్. పార్టీసర్పంచ్ అభ్యర్థి తాడూరు లలిత లింగస్వామి అన్నారు సోమవారం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా మాట్లాడుతూ తాను గ్రామానికి మీకు సేవకురాలుగా పనిచేస్తానని మన గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు ఒక్క అవకాశం ఇవ్వండి అని గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి బద్దం రాఘవరెడ్డిమాజీ సర్పంచ్ కాసుల కృష్ణ వరికుప్పల మల్లేశం సురకంటి వెంకట్ రెడ్డి సురకంటి లక్ష్మారెడ్డి వరికుప్పల మధు నకిరేకంటి బాలయ్య ఉండాడి రామచందర్ కీసరి మల్లారెడ్డి గంగిరెడ్డి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం.



ప్రజా గొంతుక న్యూస్/ కాల్వ శ్రీరాంపూర్/రిపోర్టర్ నూక రాందాసు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఘనవిజయంతో గెలిపించాలని మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి, గంగారం, గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో మంగపేటలోని ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మనం అందరం ఒక సైనికుల్లాగా పనిచేయాలి,ప్రజలతో కలిసిపోయి, వారికి బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేయాలి,రైతులకు రావాల్సిన రైతుబంధు సొమ్మును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఇవ్వలేదు. ఈ మోసపు పాలనను ప్రజలకు వివరించి, వారికి న్యాయం జరిగేది బీఆర్ఎస్ గెలిస్తేనే అని చెప్పాలి అని అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ తిరిగి బలం తెచ్చుకుంటేనే గ్రామాలు, రైతులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతారని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లి పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్,మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గీతా జయంతి వేడుక

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక )చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కాలేజీలో విద్యార్థుల ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు కొన్ని సంస్కృత శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు భగవద్గీతలోని శ్రీకృష్ణుని బోధనలు మనిషి చేయవలసిన కార్యాలను స్పష్టంగా తెలియజేస్తాయని, కర్మను ఫలాపేక్ష లేకుండా నిర్వర్తించాలి అనే సారాంశాన్ని పలు శ్లోకాల ద్వారా గ్రహించినట్లు పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... “భగవద్గీత మనిషి జీవన విధానాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత గ్రంథం. జీవితం ఎలా మెలగాలో దీనిలోని బోధనలు స్పష్టంగా తెలియజేస్తాయి” అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు కే. రామకృష్ణ, జి. రమేష్ బాబు, నల్ల జై శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కిక్ బాక్సింగ్ లో గోల్డ్ మెడల్

## సాధించినరా మకృష్ణాపూర్ చిన్నారులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల సోమవారం కిక్ బాక్సింగ్ పోటీలు మైనార్టీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించినారు 89వ అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ ఉమెన్స్ సిటీ లీగ్ 2025-26 పోటీల్లో రామకృష్ణాపూర్ కి చెందిన ఎస్ తస్వీక 26కేజీ స్వర్ణ పథకం నక్క సంవేద్య -24 కేజీ విభాగంలో స్వర్ణ పథకం సాధించారు, ముఖ్య ముఖ్య అతిథులుగా జిల్లా డిసిసి ప్రెసిడెంట్ ఒలంపిక్ సెక్రెటరీ రఘునాథ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ ఆడపిల్లలు ఆత్మ రక్షణ క్రీడలు నేర్చుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిట్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ సుధమల్ల హరికృష్ణ కోచ్ జూల శ్రీనివాస్ కిక్ బాక్సింగ్ జనరల్ సెక్రెటరీ శ్రీలత , ఎస్ జి ఎఫ్ సెక్రటరీ యాకూబ్ పాల్గొన్నారు






# మానవ జన్మకు సూర్యుని వెలుతురు లాంటిది భగవద్గీత

-రామకోటి రామరాజుగజ్వేల్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక )గీత జయంతిని పురస్కరించుకొని కృష్ణ, అర్జునుడు చిత్రాలను నల్లని నువ్వులు ఉపయోగించి అద్భుతంగా చిత్రాన్ని చిత్రించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భగవద్గీత సారాన్ని తెలియజేసి తన భక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గీత మనిషిలోని నిరాశను పోగొట్టింది ఆశా జీవిగా మారుస్తుందన్నారు. భగవంతుడు స్వయంగా గానం చేయబట్టి అది భగవద్గీత అయిందన్నారు. నేటి తరానికే కాదు రాబోయే ఎన్నో తరాలకు భగవద్గీత ఓ గొప్ప కరదీపిక అన్నారు.తన కర్తవ్యాన్ని తానే నిర్వహించాలని అందులోనే ఆనందం ఉందన్నారు. మానవ జన్మకు సూర్యుని వెలుతురు లాంటిది భగవద్గీత అని ప్రతి ఒక్కరు చదవాలన్నారు.



# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతకు స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించాలి

ప్రజా గొంతుక న్యూస్: చౌటుప్పల్ రానున్న స్థానిక ఎన్నికలలో యువతకు అత్యధిక సర్పంచ్ మరియు వార్డు సనాల్లో నిలబడితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.. యువత అన్ని రంగాలతో పాటు రాజకీయంలో కూడా చురుకుగా ఉండాలని గ్రామాలు అభివృద్ధి చెందుతనే రాష్ట్రాలు దేశాల అభివృద్ధి చెందుతాయని. యువతకు ప్రశ్నించే తత్వం ఎక్కువగా ఉంటుంది కాబట్టి యువతకు ఎక్కువ అవకాశాలు ఇవాలి అలాగే ప్రతి గ్రామంలో ప్రజలు కూడా యువతను ప్రోత్సహించాలని చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ అన్నారు




# చౌటుప్పల్ చేరుకున్న పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) పెండింగ్ లో ఉన్న “ 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ “ తక్షణమే విడుదల చేయాలని” హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త “ఖమ్మం నుంచి హైదరాబాద్ వరకు చేస్తున్న పాదయాత్రలో భాగంగా 15 వ రోజు అయిన ఈ రోజు భువనగిరి జిల్లా “చౌటుప్పల్ “వరకు చేరుకోవడం జరిగింది.ఈరోజు చౌటుప్పల్ లో దాదాపు 300 మంది విద్యార్థులతో కలిసి చిన్న కొండూరు రోడ్ గాంధీ పార్క్ నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాకేష్ దత్త మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల సర్టిఫికెట్ లు మంజూరు చేయాలని జీవో విడుదల చేయాలని , అలాగే మహిళలకు ఫ్రీ బస్ కాదు , ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలి అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం బీసీ టౌన్ ప్రెసిడెంట్ గోనె శ్రీ శ్రీ , విద్యార్థి నాయకుడు ముదిగొండ పవన్ , జక్కుల రాజేష్ , సాయి వినయ్ , భాషాబోయిన ఉపేందర్ రోహిత్ , యువరాజు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జీడిమెట్ల ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం

–స్పందించిన బాలల హక్కుల కమిషన్కుత్బుల్లాపూర్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక )జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన లు వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులుసంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు.ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలుతరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి:పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు.చిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు దాదాపు లేవు.చిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం,ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం,ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడం,ఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్ హెచ్ ఓ తో చర్చ యాజమాన్యం, ఆయమ్మపై కఠిన చర్యలు,తరువాత కమిషన్ సభ్యులు జీడిమెట్ల ఎస్ హెచ్ ఓ తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు.సరిత హెచ్చరిస్తూ…“ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం” అని అన్నారు.అధికారుల హాజరు సమగ్ర విచారణ మొదలుఈ పరిశీలనలో డిఈఓ, డీసీపీయు, సీ డబ్ల్యూ సీ సభ్యులు,ఎమ్ఈఓ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.స్కూల్ నిర్వహణ, సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు.స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## సర్పంచ్ బరిలో చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్

గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా ఆశీర్వదించండి వలిగొండ డిసెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని చెరుకు లక్ష్మి శివయ్య గౌడ్ అన్నారు మీరు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తానని పేర్కొన్నారు గతంలో గ్రామానికి సేవ చేశానని ఈ ఒక్క అవకాశం ఇవ్వాలని వారు గ్రామ ప్రజలను కోరారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానన్నారు




## ఓదెల విద్యార్థినికి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అవకాశం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని మేకల భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం స్థానికంగా హర్షణీయంగా మారింది. పాఠశాల క్రీడా రంగంలో మెరుగైన ప్రతిభ కనబర్చిన భాగ్యలక్ష్మి ఈ విజయంతో మరొక మెట్టు ఎక్కింది.ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పీఈటీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,, భాగ్యలక్ష్మి క్రమశిక్షణతో సాధన చేస్తూ నిరంతరం ప్రతిభను చాటుతోంది. రాష్ట్రస్థాయిలో కూడా తప్పకుండా మెరుగైన ప్రదర్శన ఇస్తుందనే నమ్మకం ఉంది అన్నారు.రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు నల్గొండలో జరగనున్నాయి. ఈ పోటీలలో పాల్గొనబోతున్న భాగ్యలక్ష్మికి గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



## సూర్యాపేట జిల్లాకు బి.ఎన్.రెడ్డి పేరు నామకరణం చేయాలి

ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేతప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 01)సూర్యాపేట:పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో జన్మించి ఆ పోరాట చరిత్రకు సాక్షిగా నిలబడ్డ ఆయన పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ఎం సి పి ఐ యు జిల్లా నాయకత్వం అదనపు కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ బి ఎన్ గ పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారధిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా ,గోదావరి తాగునీరు, సాగునీరు, పేద ప్రజలకు అందించాలని పోరాటాలు నిర్వహించి కాలువను తీసుకొచ్చి నీళ్లతో నేడు రైతుల పంటపొలాలను సస్యశ్యామలంగా అందించిన గొప్ప మహనీయుడు భీమిరెడ్డి అని అన్నారు.తాను పుట్టింది అగ్రకులంలో అయినప్పటికీ సామాజిక న్యాయం పేరుతో అణగారిన కులాలు అట్టడుగు వర్గాలు రాజ్యాధికారంలోకి రావాలనీ 1997 డిసెంబర్ రెండో తారీఖున అన్ని కులాలను ఐక్యం చేసి సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర భీమిరెడ్డి దేనని తెలిపారు.వారి చరిత్రను వారు చేసిన త్యాగాలను రాజకీయ విలువలను ఆదర్శాలను ముందు తరాలకు అందించే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్, సూర్యాపేట పట్టణ కార్యదర్శి నక్క శ్రీనివాస్, నాయకులు శ్రీ రామోజీ, ఉమేష్, లింగంపల్లి ఓంకార్, కందుకూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు మరో ముందడుగు : ఎంపీ గడ్డం వంశీకృష్ణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కృషి మరో ముందడుగుకు చేరిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెల్లడించారు. ఈ విషయంపై అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడును ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు.ఎంపీ వంశీకృష్ణ తెలిపారు: “మొదట ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు, భౌగోళిక ఇబ్బందులు ఉండటం వల్ల వారు ఆ లొకేషన్‌ను రిజెక్ట్ చేశారు. అయితే మేము పట్టుదలతో మళ్లీ కొత్త స్థలంపై ప్రీ–ఫీజిబిలిటీ స్టడీ చేయించాలని ఒత్తిడి చేశాం.”రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ.50 లక్షలు స్టడీకి సెంటర్‌కు చెల్లించినట్లు ఎంపీ చెప్పారు. ఈ ప్రక్రియ వేగవంతం చేయడానికి సోమవారం కూడా సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరిపారని తెలిపారు.“డిసెంబర్ 3 లేదా 4 తేదీల్లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి కొత్త ల్యాండ్ సర్వే చేస్తుంది. స్టడీ పూర్తయ్యాక భూసేకరణ తదుపరి దశలు ప్రారంభం అవుతాయి,” అని ఎంపీ వివరించారు. ఎయిర్‌పోర్ట్ స్థాపన వల్ల రామగుండం, సింగరేణి, పెద్దపల్లి%–%మంచిర్యాల్%–%ఆదిలాబాద్ జిల్లాలు సహా పరిసర ప్రాంతాల అభివృద్ధికి భారీ అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.“మీ ఆశీర్వాదంతో రామగుండంలో ఎయిర్‌పోర్టు వచ్చేది వరకు నేను నిరంతరం కృషి చేస్తాను,” అని ఎంపీ వంశీకృష్ణ ప్రజలను అభ్యర్థించారు.





## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన పాశం సంజయ్ బాబు

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆలేరు విప్ శాసనసభ సభ్యులు బీర్లా ఐలయ్య ని కలిసిన చైర్మన్ పాశం సంజయ్ బాబు ముదిరాజ్. నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే ని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలామోని శ్రీకాంత్ మరియు పాశం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గీతా జయంతి సందర్భంగా భగవద్గీత పారాయణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం చర్ల బస్టాండ్ పక్కన శ్రీదేవి భూదేవి సమేత సప్త ద్వారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో గీతా జయంతి సందర్భంగా సంపూర్ణ భగవద్గీత అధ్యాయం భక్తుల సమక్షంలో జరిగింది.ఈ కార్యక్రమంలో గీతా ధర్మ ప్రచార సేవా సమితి అధ్యక్షులు నెట్టెం రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుఎడారి.రామ్మూర్తి,కె.లక్ష్మీనారాయణ,సహకార్యదర్శి నెట్టెం రమాదేవి,కమిటీ సభ్యులు ఎల్.జ్యోతి, కెవిజయలక్ష్మి,ఎస్.కవిత,పి.లక్ష్మణ, డి.లక్ష్మి,జి.స్నిగ్ధ,యు.సంధ్య. స్వర్ణకార సంఘ సీనియర్ నాయకులు ముత్తారం రత్తయ్య.చర్ల మండల ధర్మ రక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం చౌరస్తాలో పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 01 ( ప్రజా గొంతుక )తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు సోమవారం గాజులరామారం చౌరస్తాలో స్థానిక ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ పూటకోక్కుల కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. అనంతరం ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, కార్యదర్శి బక్కని .పాండురంగం, తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు దొంతులు రమేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ…తన చావుతోనైనా ప్రత్యేక తెలంగాణ రావాలని తన ప్రాణాలను, కుటుంబాన్ని లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా ఆనాడు తెలంగాణ ప్రభుత్వ పోలీస్ ఉద్యోగంలో ఉండి కూడా తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు వదిలి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసినా ఘనత పోలీస్ కిష్టయ్యది అన్నారు. ఇలాంటి త్యాగధనుల జీవితాలకు కీర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన (వర్ధంతి, జయంతి )కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ఆశయాలను కూడా నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో , బండారి శ్రీధర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, కంచిగారి రాజు ముదిరాజ్,వెంకటస్వామి , సత్తయ్య ,గాజులరామారం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు జీతయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 డిసెంబర్2025



# బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ ఎమ్మెల్యే శంకర్ నాయక్

ప్రజాగొంతుక/ కేసముద్రం/ డిసెంబర్/1 బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కేసముద్రం మండలంలో నామినేషన్ వేసినటువంటి సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ మెంబర్ల అభ్యర్థులు,గ్రామ ఇంచార్జీలు,గ్రామ నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,తాజా,మాజీ ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ %ఁ% సోషల్ మీడియా నాయకుల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు షాక్

అందెల శ్రీరాములు గారి సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు
మహేశ్వరం మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటాం – శ్రీరాములు అందెల




(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 1:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మొహబత్ నగర్ గ్రామంలోని కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సమన్వయంతో ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో కేతావత్ రవి నాయక్ వారి సహచరులతో కలిసి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, గ్రామీణాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తుమ్మటి కృష్ణ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొర చక్రు, కొర బాబుల నాయక్, లాలూ నాయక్, ఆంజనేయులు, దేవేందర్ శేఖర్, శ్రీకాంత్, శ్రీనాథ్, అనిల్, ప్రవీణ్, నరేందర్, కుమార్, శివ, బన్నీ, విజయ్, శ్రీధర్, భాస్కర్, చిన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# కాటేపల్లి ని పరామర్శించిన సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని కల్లూరు లోని తన స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మున్సిపాలిటీ, కల్లూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా యువజన మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ను ఈ రోజు బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు పరామర్శించి, యోగ క్షేమాలు తెలుసుకొని, ఆరోగ్యం కొరకు తగిన విశ్రాంతి తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి నాయకులు కట్టా.అజయ్ బాబు, లక్కినేని.రఘు, మేకల కృష్ణ, కాటేపల్లి రజనీకాంత్ చారు గుండ్ల సందీప్ కమ్లి, టైలర్ ప్రసాద్ కొరకొప్పు ప్రసాద్,రావుఫ్, దార్ల.నర్సింహా రావు, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, సిహెచ్ కిరణ్ సామేలు ఏనుగుల అంజి, మౌర్య, తదితరులు పాల్గొన్నారు

# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు వేగవంతం చేయండి కమిషనర్ శశాంక్ ఆదేశాలు.



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక్ ఐఏఎస్ అధికారులు ఆదేశించారు.సోమవారం ఆయన రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ %ఁ% కమిషనర్ డి.ఎస్. చౌహాన్‌లతో కలిసి అన్ని విభాగాల హెడ్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మిట్‌కి వచ్చే దేశీయ,అంతర్జాతీయ అతిథులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు అందించేలా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.విద్యుత్, ఇంటర్నెట్,రవాణా,త్రాగునీరు,పారిశుద్ధ్యం, పార్కింగ్,హెలిప్యాడ్లు వంటి వ్యవస్థల్లో అంతరాయం లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు.సమ్మిట్ రూట్ల వెంట పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని,చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని,మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు.సమీక్షలో ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి,హెచ్ఎంవీఎస్ఎస్‌బీ ఎండి కె.అశోక్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి,ఆర్ %ఁ% బి,ఫైర్,ట్రాన్స్‌పోర్ట్,ఆర్టీసీ,టిజిఎస్పీడిసిఎల్, టూరిజం,ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఓదెలలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి “జోహార్ ముదిరాజ్ కిష్టయ్య!” నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన కిష్టయ్య ముదిరాజ్ తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అని తెలిపారు. ఉద్యమంలో శ్రీకాంతాచారి ఆత్మహత్యాయత్నం చూసి చలించిపోయిన కిష్టయ్య డిసెంబర్ 1న తన సర్వీస్ రివాల్వర్‌తో ఆత్మబలిదానం చేశారని గుర్తుచేశారు. 19 ఏళ్ల సేవలో 17 ప్రశంసా పత్రాలు అందుకున్న కిష్టయ్య తెలంగాణ సాధనే లక్ష్యంగా అమరత్వం పొందారని అన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన్, జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్, సంఘం అధ్యక్షుడు మంద కొమరయ్య, సెక్రటరీ తూడి మదనయ్య, తుడి శ్రీధర్, బీరం రవి, జి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎయిడ్స్ పై అవగాహన,ర్యాలీ..

కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎయిడ్స్ మీద ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి ఉండాలని మండలవైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ కేవీఎం పాఠశాల విద్యార్థుల చేత అవగాహనా,ర్యాలీ నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ డే -2025 ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అధ్వర్యంలో కేవీఎం పాఠశాల విద్యార్థులతో కలిసి హెచ్ఐవీ ఎయిడ్స్ మీద అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు ఆత్మ విశ్వాసం నింపేందుకు ప్రభుత్వం ఐసీటీసీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ మాధురి,అరుణ,ల్యాబ్ టెకిన్షియన్ నవీన్,స్వరూపరాణి,సూపర్వైజర్స్ యాదమ్మ,విజయలక్ష్మి ,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,అంజు నాయక్ మరియు పీఎచ్సీ వైద్యసిబ్బంది ,ఆషా కార్యకర్తలు మరియు కేవీఎం ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన డిసిసి చీఫ్ పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి గ్రామంలో కార్యకర్తలు కష్టపడి పనిచేయాల్సిన అవసరాన్ని పార్టీ శ్రేణులకు సూచించారు.గ్రామస్థాయిలో కాంగ్రెస్ శక్తి మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మండల అధ్యక్షులకు,ముఖ్య కార్యకర్తలకు ముఖ్య సూచనలు చేశారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలి.ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని నమ్మకం వ్యక్తం చేశారు.ప్రజల విశ్వాసమే పార్టీ బలమని,గెలుపే మన లక్ష్యమని హితవు పలికారు.సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా వికారాబాద్ జిల్లాలోని ప్రతి ఒక్క మండల అధ్యక్షులు,ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారని పరిగి నియోజకవర్గం టిపిసిసి సోషల్ మీడియా పడేగల్ల భీం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గ్లోబల్ సమ్మిట్ పనులను పరిశీలించిన కిచ్చెన్న

శరవేగంగా రోడ్ల విస్తరణ, అలంకరణ, విద్యుత్ పనులు శాఖాధికారుల మధ్య సమన్వయం– నిరంతరం కేఎల్ఆర్ పర్యవేక్షణ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..తెలంగాణ రైజింగ్ – 2025 భాగంగా డిసెంబర్ 8,9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ పనులను మరోసారి పరిశీలించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రోడ్ల విస్తరణ, మరమ్మతులను ఆసాంతం కలియదిరిగారు. అనంతరం మీరా?న్ పేటలో 100 ఎకరాల్లో జరుగుతున్న పగోడాలు (గుడారాలు), విద్యుత్ అలంకరణ పనులను కెఎల్ఆర్ చూశారు.ఫ్యూచర్ సిటీకి మణిహారంగా నిలవనున్న గ్లోబల్ సమ్మిట్ పనులు వేగవంతం చేసేలా అన్ని శాఖల మధ్య సమన్వయం, అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కిచ్చెన్న సూచించారు. వచ్చే అతిథుల హెలిప్యాడ్లు, వాష్ రూమ్స్, పార్కింగ్ స్థలాల ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారులను లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి కోరారు. 330 ఫీట్ల రోడ్డు సహా మెట్రో, అమరావతి, బెంగళూరు, ఓడరేవు, హైస్పీడ్ రైళ్లు, విమానాల కెనెక్టివిటీని ఫ్యూచర్ సిటీకి అనుసంధానం చేస్తే... గొప్ప మహానగరంగా మహేశ్వరం అభివృద్ధి చెందుతుందని లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రపంచంలోని అన్నిరంగాల్లో ఉన్న గొప్ప వ్యక్తులు, ప్రముఖులను గ్లోబల్ సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నారని... అందువల్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సదస్సు జరిగేటప్పుడు ఫ్యూచర్ సిటీకి రావొద్దని మరోసారి కెఎల్ఆర్ స్పష్టం చేశారు





# డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుండి పరేడ్ గ్రౌండ్‌లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల హక్కులు, సంక్షేమ పథకాలు, సామాజిక చైతన్యం పై అవగాహన కల్పించే కార్యక్రమాలతో ఈ వేడుకలు జరుగనున్నాయని తెలిపారు.జిల్లాలోని అన్ని వర్గాల దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వేణుగోపాల్ రావు పిలుపునిచ్చారు.ఈ వేడుకల ద్వారా దివ్యాంగుల ప్రతిభ, వారి హక్కులు, వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రజలకు చేరువ కావడం ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి (ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 01)సూర్యాపేట: నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కొరకు ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఎస్ఆర్ సెంటర్ సమీపంలో నిర్వాహకులు ఆల్డస్ నాగార్జున ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలంగాణ కట్స్ మటన్, చికెన్ మాంసాహార దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన మటన్, స్నేహ వారి చికెన్ ను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్ గౌడ్, పోల గాని బాలు గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, సంజయ్, సోహెల్, మాద నవీన్, రమేష్, రామకృష్ణ, బంటు, అఖిల్, పవన్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలోమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 01)సూర్యాపేట: పంచాయతీ ఎన్నికలు మొదటి విడత చివరి రోజున నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో సర్పంచ్ పదవికి జనరల్ మహిళా రిజర్వుడు కావడంతో, ఆ గ్రామంలో బీసీ వర్గానికి చెందిన యాదవ కమ్యూనిటీ నాయకుడు మామిడి యాదయ్య తన భార్య మామిడి లక్ష్మమ్మను సర్పంచి పదవికి నామినేషన్ వేయటానికి వస్తున్న సందర్భంగా భర్త యాదయ్యను ఆ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరుడు ఓట్టూరు సందీప్ రెడ్డి ఇంకా కొంతమంది కాంగ్రెస్ గుండాలు కలిసి మామిడి యాదయ్యను కిడ్నాప్ చేసి హైదరాబాదుకు తరలించి విపరీతంగా కొట్టి నానా చిత్రహింసలకు గురిచేసి ఒక బార్ షాప్ కు తీసుకెళ్లి నీ భార్యను సర్పంచ్ పదవికి పోటీ చేయవద్దని బెదిరించి కాళీ బాండ్ పేపర్ మీద సంతకం చేయించుకొని గ్లాసులో యాదయ్య మూత్రంని పోయించి అందులో మద్యం కలిపి మెడ మీద కత్తి పెట్టి చంపుతామని బెదిరించి మూత్రాన్ని త్రాగించిన దుర్మార్గమైన అమానుషమైన ఘటనను నిరసిస్తూ జిల్లాబీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద సోమవారం దగ్ధం చేశారు. అనంతరం జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దుర్మార్గమైన ఆటవికమైన అగ్రవర్ణ దురాహంకారంతో చేసిన సంఘటన యావత్ ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈదర్యలకు పాలుపడ్డ సందీప్ రెడ్డి వారి అనుచరులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, వీరి వెనక ఉన్న వీరికి అండగా ఉన్న ఆ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తక్షణమే మంత్రి పదవి నుంచి భారతరత్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తానని హామీ ఇచ్చి బీసీ ఓట్లని వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను నిండా ముంచి మోసం చేసి 60 శాతం ఉన్న బీసీలకు 17% మాత్రమే బీసీల రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా నిన్నటి రోజు ఎల్లమ్మ గూడెంలో జనరల్ మహిళా స్థానంలో బీసీ మహిళ నామినేషన్ వేయకుండా నిరోధించిన మంత్రి వెంకట్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నవెంటనే మంత్రి పదవి నుంచి భారతరత్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం చట్టబద్ధంగా ఇవ్వలేము కాని కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం సర్పంచి వార్డు మెంబర్లకు సీట్లు ఇస్తామని మాట్లాడి హామీ ఇచ్చి జనరల్ స్థానంలో బీసీలు నామినేషన్ వేయకుండా నిరోధిస్తున్న కాంగ్రెస్ వాదులకు బీసీలను పైన ఎంత కపట బుద్ధి ఉన్నదో అర్థమయిందని అన్నారు. యావత్ తెలంగాణ బీసీ ప్రజలారా మీరంతా ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకొని బీసీలంతా ఐక్యమై, చైతన్యమై ఈ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ యేతర పార్టీల సర్పంచి వార్డు మెంబర్ల అభ్యర్థులకు బీసీ బిడ్డలకు ఓట్లు వేసి గెలిపించి బీసీల సత్తా కాంగ్రెస్ పార్టీకి చూపించాలని కోరారు. ఈ పోరాటం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా బీసీ నాయకుడు పద్మశాలి కమ్యూనిటీకి చెందిన ఉన్నత కైలాస్ నేతకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే ఓర్వలేక పాత విషయాలను ముందు పెట్టి అతనిని తొలగించాలని కుట్రలు చేస్తున్నాడు. వీళ్ల బీసీలపై కపట ప్రేమను వలకబోస్తున్నారని అర్థమవుతుంది. ముఖ్యమంత్రి ఈ చర్యను తీవ్రంగా పరిగణించి వెంటనే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవి నుండి భారతరత్ చేయాలని లేని ఎడల తెలంగాణ బీసీలంతో కాంగ్రెస్ పార్టీని భూతాపిస్తాం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొ బహుజన మహాసభ జిల్లా నాయకులు నరబోయిన వెంకట్ యాదవ్ మందార దేవిద్ కుమార్, యాదవ మహాసభ నాయకులు మర్యాద సైదులు యాదవ్, దాసరి దేవయ్య మాల, బండపల్లి శ్రీనివాస్ గౌడ్ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కోడి లింగయ్య యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, చిలువేరు నరసింహారావు, గిలకత్తుల నాగమణి కీర్తి వెంకటేశ్వర్లు, కోడి సైదులు యాదవ్, ఉప్పు శ్రీనివాసు, పల్ల సైదులు గౌడ్, తన్నీరు వాసుదేవ్, శీలం శ్రీనివాస్, భయ్యా మల్లికార్జున్, బైరు విజయకృష్ణ బత్తుల దశరథ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ



కదం తొక్కిన జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించాలని మహాధర్నా కరపత్రం విడుదల (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తలపెట్టిన మహాధర్నా కరపత్రంను ఆవిష్కరించడం జరిగింది జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రంగారెడ్డి జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ యూనియన్ సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి ఆంజనేయులు, కె మహిపాల్ రెడ్డి, జయంత్, కె ప్రమోద్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నడం జరిగింది

# రాష్ట్రేతర కార్మికులతో నాణ్యత లోపం.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు రాష్ట్రేతర , ఇతర జిల్లాల నుంచి వస్తున్న మార్బుల్ అండ్ టైల్స్ కార్మికుల వల్ల పనుల్లో నాణ్యత లోపాలు ఎదురవుతున్నాయని శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ %౮% టైల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి రవి ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో శ్రీ రాజరాజేశ్వర మార్బుల్ అండ్ టైల్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు తాండ్ర సదానందం,జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి భవన యజమానులకు,కార్మికులకు కీలక అంశాలను వెల్లడించారు.యూనియన్‌లో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా యూనియన్ గుర్తింపు కార్డు తీసుకోవాలని, ప్రతి నెల సమావేశం నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందని తాండ్ర సదానందం స్పష్టం చేశారు.ప్రధానంగా,యూనియన్ నిర్ణయించిన ధరలకు మాత్రమే పనులు చేయాలి తప్ప,ఆ ధరలను తగ్గించి పని చేయడం వలన నాణ్యత లోపిస్తుందని ఆయన హెచ్చరించారు.ఇంటి యజమానులు తక్కువ రేటుకు పనిచేసేవారిని ఆశ్రయిస్తే భవిష్యత్తులో రిపేర్లకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్యను నివారించేందుకు వచ్చే జనవరి 2026 మాసం నుంచి మార్బుల్ పనులకు కొత్త ధరలను యూనియన్ నిర్ణయిస్తుందని,ఆ ధర ప్రకారమే యజమానులు పనులు చేయించుకోవాలని కోరారు.పని ఇచ్చేటప్పుడు కార్మికుల వద్ద యూనియన్ కార్డు ఉందా లేదా అని పరిశీలించాలని,యూనియన్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి,తక్కువ ధరలకు పని చేయించుకుంటే తలెత్తే సమస్యలకు యూనియన్ బాధ్యత వహించదని ఆయన స్పష్టం చేశారు.జిల్లా అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి రవి మాట్లాడుతూ రాష్ట్రేతర మరియు ఇతర జిల్లాల నుంచి వస్తున్న కార్మికుల వల్ల నాణ్యత లోపాలు ఎదురవుతున్నాయని,రాజరాజేశ్వర అసోసియేషన్ యొక్క యూనియన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఇంటి పనులు అప్పగించాలని భవన యజమానులకు విజ్ఞప్తి చేశారు.ఇంటి ఇంటీరియర్ పనిలో నాణ్యత చాలా ముఖ్యమని,లక్షల రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకునే యజమానులు లోపాలు ఉన్న పనుల వల్ల ఇబ్బంది కలగకూడదని అన్నారు.ఇటీవల పని నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు అందాయని,యూనియన్‌లో లేని కార్మికులు సగం పనులు చేసి విడిచిపెట్టి వెళ్తున్నారని ఆయన వివరించారు.యూనియన్ కార్డు లేనివారి విషయంలో అసోసియేషన్ ఎలాంటి చర్యలు తీసుకోదని స్పష్టం చేస్తూ, రాబోయే రోజుల్లో,కార్డు లేని కార్మికులు పూర్తి చేసిన భవనాలకు నిర్వహణ పని తమ యూనియన్ సభ్యులు చేయరని,చేయనివ్వరని కరాఖండిగా హెచ్చరించారు.ఇంటి యజమానులు ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ నిబంధనలను తప్పక పాటించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా కల్లెపెల్లి మోహన్,సంయుక్త కార్యదర్శి దొమ్మటి రాజేష్,ఉపాధ్యక్షులు గద్దం మధు,కోశాధికారి గద్దం తిరుమల్,సహాయ కోశాధికారి లోకేష్ మీనా,ప్రచార కార్యదర్శి మిరియాల రవీందర్ రావుతో పాటు యూనియన్ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# మధిర పాత శ్మశానవాటిక పై నిర్లక్ష్యం బహిర్గతం





అదవిలా మారిన శ్మశానవాటిక %–% ప్రజల ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర ఎస్ సి కాలనీకి చెందిన పాత శ్మశానవాటిక దశాబ్దకాలంగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురై పిచ్చిమొక్కలు ముళ్లపొదలు పెరిగి అడవిలా తయారైపోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతున్న విషయం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రివేళ ఆ ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు గుమికూడడం అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న భయంతో ప్రజలు కలవరపడుతున్నారు. పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు నిన్న %ఎజ% కాలనీ ప్రజలు పాత కొత్త శ్మశానవాటికను కూడా సందర్శించారు. పరిశీలనలో పాత శ్మశానవాటికలో శుభ్రత పూర్తిగా లేకపోవడం, ప్రవేశానికి కూడా మార్గం కనిపించనంతగా పొదలు పెరిగిపోవడం, పర్యవేక్షణ అసలే లేకపోవడం వంటి అంశాలు బయటపడ్డాయి. కొత్త శ్మశానవాటికలో కూడా పలు లోపాలు ఉన్నట్లు వారు గుర్తించారు. అనంతరం గుర్తించిన సమస్యలన్నింటిని మధిర మున్సిపాలిటీ కమిషనర్‌గారికి తెలియజేసి పాత మరియు కొత్త శ్మశానవాటికలను తక్షణమే శుభ్రపరచి ప్రజల వినియోగానికి అనుగుణంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దకాలంగా ఉపేక్షకు గురైన ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ సి పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02
డిసెంబర్2025



# సమన్వయంతో పనిచేయండి :

## డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డీసీసీ మాజీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భారీ ర్యాలీతో నామినేషన్ వేసిన బిఆర్ఎస్ పార్టీ

# అభ్యర్థి పైల పద్మ మోహన్ రెడ్డి

వలిగొండ డిసెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన పైల్ల పద్మ మోహన్ రెడ్డి సోమవారం రోజున రెడ్ల రేపాక క్లస్టర్ లో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. అంతకుముందు గ్రామ ప్రజలతో మహిళలు కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా శాయశక్తుల మహిల్వాన్పూర్ గ్రామ అభివృద్ధికి కృషిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అందుకే గ్రామ ప్రజల ఆదరాభిమానాలు చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఎలిమినేటి జంగారెడ్డి తుమ్మల వెంకట్ రెడ్డి రామ్ రెడ్డి వెంకట్రెడ్డి బుచ్చిరెడ్డి శ్రీశైలం రెడ్డి బద్దం సంజీవరెడ్డి సాయి తదితరులు పాల్గొన్నారు



# సర్పంచుపదవులువేలం వే స్తేకరిన చర్యలు.

జిల్లా బి.యం కలెక్టర్ సంతోష్. ప్రజాగొంతుకజిల్లాప్రతినిధిఏదేవేందర్,రెడ్డిజోగులాంబ గద్వాల జిల్లా. గ్రామపంచాయతీఎన్నికలనుజిల్లాప్రజలుపూర్తిగానిష్పక్షపాతంగా,ప్రజాస్వామ్యబద్ధంగాజరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్,ఒకప్రకటనలోతెలియజేశారు.

ొసర్పంచు మరియువార్డు సభ్యులపదవులకుఅవకతవకలకు,వేలంవేయ్యడంవంటిచర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంజరుగుతుందనిజిల్లాకలెక్టర్,తెలియజేశారు. వేలం పాటలు పాడటం బెదిరింపులకు గురి చేయడం ఎన్నికల నేరాలుగాపరిగణించబడతాయని ఆయనజిల్లా ప్రజలకుతెలియజేశారు.నేరాలకుపాల్పడినవారిపైవారికిప్రోత్సహించిన వారిపైకూడాసెక్షన్171-%జు,171-ఖీ%, ల ప్రకారం ఒక సంవత్సరం జైల్ శిక్ష పడే అవకాశం ఉందని జిల్లాకలెక్టర్,జిల్లాప్రజలకుతెలియజేశారు.కావున జిల్లా ప్రజలు జిల్లా అధికారులకుస్థానికసంస్థలఅధికారులకుసహకరించాలనిఆయనవిజ్ఞప్తి చేశారు.

# పాఠశాలల్లో 4 హౌస్ విధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదం: కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి పట్టణంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృత పర్యటన నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, ఆర్డీఓ కార్యాలయాలను సందర్శించిన కలెక్టర్, విద్యా%–%పురపాలన రంగాలలో జరుగుతున్న పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నాలుగు హౌసులుగా విభజించడం ద్వారా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వం పెరుగుతాయని తెలిపారు. రెడ్ హౌస్‌కు డా. అబ్దుల్ కలాం, గ్రీన్ హౌస్‌కు శకుంతల దేవి, బ్లూ హౌస్‌కు సి.వి. రామన్, యెల్లో హౌస్‌కు రవీంద్రనాథ్ టాగూర్ పేర్లు ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో ప్రేరణ పెరుగుతుందని పేర్కొన్నారు. హౌస్‌ల మధ్య వ్యాసరచన, క్విజ్, క్రీడా పోటీలు నిర్వహించడంతో పాటు మొక్కల పెంపకం, శుభ్రత వంటి సమాజ సేవ కార్యక్రమాల్లో పిల్లలు పాల్గొనాలని సూచించారు.జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో ముందుగా నాలుగు హౌస్‌లను అమలు చేసిన హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, సమయపాలన పాటించాలని సూచించారు.గ్రంథాలయం సందర్శన సందర్భంగా పాఠకులకు అందుబాటులో ఉన్న వసతులను సమీక్షించిన కలెక్టర్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు గ్రంథాలయాన్ని అత్యుత్తమంగా వినియోగించుకోవాలని సూచించారు.పట్టణంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి పథకం కింద పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాత నీటి ట్యాంకును కూల్చే ముందు ప్రజలకు సమాచారం ఇవ్వాలని, కొత్త ట్యాంకర్ నిర్మాణం పూర్తయ్యే వరకు త్రాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మార్చి 31 నాటికి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రిన్యువల్స్, నీటి పన్ను సహా అన్ని పన్నుల వసూళ్లు 100% సాధించాలని సూచించారు. తడి%–%పొడి చెత్త వేరు వేరు సేకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని సూచించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద కొత్త ట్యాంకు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ పర్యటనలో ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంఈఓ సురేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాశం సంజయ్ బాబు కు ఘన సన్మానం



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పాశం సంజయ్ బాబు ను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి, బత్తుల విప్లవ కుమార్, గోపన బోయిన మహేష్ యాదవ్, వీరమల్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన

# ర్యాలీ అవగాహనతోనే రక్షణ



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సోమవారం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప స్వామి ఆలయం కూడలి మార్గంగా సిరి ఫంక్షన్ హాల్ వరకు విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్‌లో అవగాహన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ జెండా ఆవిష్కరించి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఎచ్.ఐ.వి./ఎయిడ్స్‌పై సరైన అవగాహన పెంపొందించుకోవాలని, డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, ఉపయోగించిన సిరింజీల పునర్వినియోగం, అసురక్షిత లైంగిక చర్యలు ఎచ్.ఐ.వి.కు ప్రధాన కారణాలు అని వివరించారు. మగ%–%మగ, ఆడ%–%ఆడ, మగ%–%ఆడ మధ్య జరిగే ఏ అసురక్షిత లైంగిక చర్యల ద్వారా కూడా ఇన్ఫెక్షన్ వ్యాపిస్తుందన్నారు.రక్త మార్పిడి తప్పనిసరిగా స్క్రీనింగ్ చేసిన రక్తంతోనే చేయాలని, సేవింగ్ బ్లేడ్స్ పంచుకోవద్దని హెచ్చరించారు. ఎచ్.ఐ.వి. నిర్ధారణ తర్వాత ఎ.ఆర్.టి. మందులు క్రమం తప్పకుండా వాడితే వైరల్ లోడ్ తగ్గించి ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎ.ఆర్.టి. మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు.ఎచ్.ఐ.వి.%–%టి.బి. రెండూ పరస్పర సంబంధిత వ్యాధులని, అందువల్ల రెండు పరీక్షలు సమయానికి చేయించుకోవాలని సూచించారు. జిల్లాలోని ఎన్జీఓలు, నెట్‌వర్క్‌లు, సి.బి.ఓలు కలిసి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఎచ్.ఐ.వి. నివారణ సేవల్లో మెరుగైన సేవలందించిన డాక్టర్ సింధూర, సత్యానందం, ఎల్.టీ.లు సుకుమార్, రాజేష్ కుమార్, సఫియా, ఎస్.టి.ఎస్. తిరుపతికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వ్యాసరచన పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను సన్మానించారు. తెలంగాణ సాంస్కృతిక కాళజాతార బృందం పాటలతో ప్రజల్లో చైతన్యం నింపింది.కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాశం సంజయ్ బాబు కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ముదిరాజ్ ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పాశం సంజయ్ బాబు ను కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మొగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి, బత్తుల విప్లవ కుమార్, గోపన బోయిన మహేష్ యాదవ్, వీరమల్ల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బండి ప్రకాష్ బాధ్యతల స్వీకారం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం బండి ప్రకాష్ కొత్తగా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు పొందారు. జిల్లా పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని బండి ప్రకాష్ వెల్లడించారు. కలెక్టరేట్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# అమీర్ పేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆవుల అనిత యాదయ్య

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 01:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామానికి చెందిన ఆవుల అనిత యాదయ్య నీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవం చేయడం జరిగింది.. ఆవుల యాదయ్య ఇప్పటికే మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంగా గ్రామ అభివృద్ధి సైతం యాదయ్య తో సాధ్యమవుతుందని గ్రామస్తులు తెలియజేశారు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య మాట్లాడుతూ.. యొక్క అవకాశం ఇచ్చిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు ఆవుల అనిత యాదయ్య తెలియజేయడం జరిగింది



# 5 లక్షల పట్టివేత .....ఎన్నికల కోడ్ లో భాగంగా తనిఖీలు

మనోహరాబాద్ 01డిసెంబర్(ప్రజా గొంతుక) స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ లో భాగంగా మండల పరిధిలోని కాళ్ళకల్ గ్రామం వద్ద అనుమానాస్పదంగా బైక్ పై ప్రయాణిస్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ అతని వద్ద నుండి రూ5 లక్షల నగదు పట్టుకున్నట్లు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపారు.వివరాలలోకి వెళితే,ఎన్నికల ఆచరణ నియమావళి అమలు నేపథ్యంలో తూప్రాన్ సీఐ,మనోహరాబాద్ ఎస్ఐ,ఐడీ పార్టీలతో కలసి కాళ్ళకల్ గ్రామం వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కూచారం గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ అనుమానాస్పదంగా బైక్పై ప్రయాణిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అతన్ని తనిఖీ చేయగా,అతని వద్ద ఆధారాలు లేని రూ 5 లక్షలు ఉన్నట్లు నిర్వహించిన గుర్తించి,పంచనామా ప్రక్రియను పూర్తీ చేసి స్వాధీనం చేసుకున్న నగదును తదుపరి చట్టపరమైన చర్యల కోసం తూప్రాన్ ఆర్డీవోకు అధికారికంగా అప్పగించినట్లు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపారు.ఎన్నికల నియమావళి అమలులో భాగంగా అక్రమ రవాణ,అనధికారిక నగదు ప్రవాహం,ఇతర ఉల్లంఘనలను నిరోధించ్చేదుకు ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని వారు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# స్వతంత్ర అభ్యర్థిగానామినేషన్ వేసిన ...మాసనపల్లి నాగమణి నాగేందర్

నల్గొండ జిల్లా బ్యూరో/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01 స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాసనపల్లి నాగమణి నాగేందర్ నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగింది కావున మీ అందరూ ఆశీర్వదించగలరని మనవి

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి మధుసూదన్ రెడ్డి



వలిగొండ డిసెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ఏసిపి మధుసూదన్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను సోమవారం పరిశీలించారు అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా .....శేషరాజు సంధ్య శ్రీను

నల్గొండ జిల్లా బ్యూరో/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా శేషరాజు సంధ్య శ్రీను నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలం నిడమనూరు గ్రామ సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగింది కావున మీ అందరూ ఆశీర్వదించగలరని మనవి

# చిన్నారి వైద్యానికి బిఎల్ఎఫ్ ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి వైద్య ఖర్చులకు బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సంస్థ చిరు ఆర్థిక సహాయాన్ని చిన్నారి కుటుంబానికి సోమవారం అందజేశారు. దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అమర్నాథ్ స్వరూప దంపతులకు ఇద్దరు చిన్నారులు,ఒక సంవత్సరం నిండిన చిన్నారి లావణ్యకు కడుపులోని పిత్తాశయం అవయవ పనితీరు సరిగా పనిచేయడం లేదు మరియు చిన్నారికి మలద్వారం లేని సమస్య కారణంగా చాలా ఇబ్బంది పడతుంది. అప్పులు చేసి చిన్న పాటి శస్త్ర చికిత్స ద్వారా మలం బయటకు పోవడానికి కడుపుని కొంత కోసి పేగు బయట పెట్టారు.మళ్ళీ శస్త్ర చికిత్స అవసరం దీనికి గాను 3 లక్షల రూపాయలు అవసరం అని సంబంధిత వైద్యులు తెలిపారు.వీరి దగ్గర అంత ఆర్థిక స్థోమత లేదు.అద్దె ఇంట్లోనే ఉంటున్నారు.రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. అమర్నాథ్ చేపలు వేట చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సాయం కోసం స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ ని ఆశ్రయించారు.స్పందించిన నిర్వాహకులు పూర్తి వాస్తవాలు తెలుసుకుని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చి వారి గౌరవ సభ్యులందరి తరపున వైద్య ఖర్చుల నిమిత్తం 2000/-రూ సాయం అందించడం జరిగింది.దీనితో పాటుగా నల్లగొండ జిల్లా నుండి వెంకయ్య సహకారంతో ఏబీసీ యువ భారత్ గౌరవ సభ్యులందరి తరపున 3000/-రూ కూడా సాయం అందించడం జరిగింది.బిఎల్ఎఫ్ సభ్యుడు మడకం హరీష్ మాట్లాడుతూ అభాగ్యులకు అండగా నిలబడదాం మానవత్వాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు కణితి రాజు,శీలం సంతోష్ గారు,తాటి ప్రవీణ్,తాటి ప్రవీణ్,గ్రామ పెద్ద రాంబాబు తదితరులు పాల్గొన్నారు.మానవత్వంతో ఇంకెవరైనా సాయం చేయదలచిన దాతలు బాధిత కుటుంబం ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9392578947

# 28వ సారి రక్త దానం చేసి ఆదర్శంగా నిలిచిన యువకుడు.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గర్రెపల్లి కి చెందినసుమన్ కు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ను సంప్రది%శీ%చగా వెంటనే స్పందించి రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్ ను సంప్రదించగా సామాజిక సేవకుడు శాశ్వత రక్తదాత రామగిరి రాకేష్ కు సమాచారం తెలుపగానే రాకేష్ గంట వ్యవధిలోనే సిరిసిల్ల నుండి కరీంనగర్ కు వచ్చి 28 వ సారి రక్తం చేశారు.రాకేష్ అత్యవసర సమయంలో ఏ ప్లస్ రక్తం ఎప్పుడైనా, ఎక్కడైనా అవసరం ఉంది అంటే తన సంత ఖర్చులు పెట్టుకొని రక్తం ఇచ్చి వస్తారు. ఇప్పటి వరకు రాకేష్ హైదరాబాద్, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పట్టణాలలో రక్తదానం దానం చేశారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన స్వర్గీయ రామగిరి శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు కుమారుడు రామగిరి రాకేష్ ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సుల్తానాబాద్ సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్, రక్తదాతల అనుసంధాన కర్త గాలిపెల్లి కుమార్‌లి, పేషెంట్ బందువులు, స్నేహితులు అభినందించారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/1అశ్వాపురం: మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామానికి చెందిన ముత్యాల నరసింహారావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు. ఆయన దశదిశ కర్మలకు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామకూరి వెంకన్న , మల్లెల మడుగు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బారాజు సంపత్ ల ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం వితరణ గా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు

# అసంబద్ధ ఎన్నికల డ్యూటీలు వెంటనే సవరించాలి



డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య ప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 01)సూర్యాపేట: జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు ప్రిసైడింగ్ అధికారులుగా ఎన్నికల విధులు కేటాయించడం, బదిలీ పై వెళ్లిన వారికి పాత స్థానం నుండే విధులు కేటాయించడం, ఆశక్తులకు, ఆరు నెలల లోపు సర్వీస్ ఉన్న వారికి విధులు కేటాయించడం,స్టేజ్ 2 అధికారులుగా విధులు పడిన వారికి తిరిగి ప్రిసైడింగ్ అధికారులుగా విధులు కేటాయించడం,సీనియర్ ఉపాధ్యాయులను వదిలేసి ఒక సంవత్సరం సర్వీస్ ఉన్న కొత్త ఉపాధ్యాయులకు ప్రిసైడింగ్ అధికారులు గా విధులు కేటాయించడం లాంటి అసంబద్దాలు చాలా ఉన్నాయి. వాటిని వెంటనే సవరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించకుండా మళ్ళీ పాత లిస్టులనే కొనసాగించడం సరికాదు అన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు నిబంధనల మేరకు అర్హులైన వారికి ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు.




# ఫీల్డ్ స్టాఫ్‌పై కఠిన సమీక్ష నిర్లక్ష్యం చేస్తే చర్యలు : డీఎంహెచ్ఓ స్పష్టం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా సమగ్ర కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో శ్రీరాంపూర్, కూనారం పిహెచ్‌సీల వైద్య అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ,, విధుల్లో నిర్లక్ష్యం ఎట్టిపరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. ఫిక్స్ టూర్ ప్రోగ్రామ్ ప్రకారం పర్యటనలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సూపర్వైజర్లు తమ పరిధిలోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతిని క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. పనితీరు వెనుకబడి ఉన్న సిబ్బందికి సూచనలు జారీ చేస్తూ ఇదే విధంగా కొనసాగితే పరిపాలనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో ఓపి, సాధారణ ప్రసూతుల సంఖ్యను పెంచడంపై, అత్యవసర ఔషధాల లభ్యతను ఎల్లప్పుడూ నిర్ధారించాలన్నారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారులు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# షీటీంకిచెప్పండి-మహిళలు సేఫ్‌గా ఉండండి.

జిల్లాఎస్పీటీ.శ్రీనివాసరావు.ప్రజాగొంతుకజిల్లాప్రతినిధిదేవేందరరెడ్డిజోగులాంబ గద్వాల.

జోగుళాంబగద్వాలజిల్లావ్యాప్తంగామహిళలుబాలికలరక్షణకోసంప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్,అప్రమత్తంగాపనిచేస్తూ,బాధితులకుతక్షణ స్పందన అందిస్తూ, వేధింపులకుపాల్పఢుతున్న ఆకతాయిలపై కఠినచర్యలుతీసుకుంటోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావుతెలిపారు.జిల్లాలోపాఠశాలలు,కళాశాలలు, బస్ స్టాండ్లు, మార్కెట్లు,పబ్లిక్,ప్రదేశాల్లో షీ టీమ్ అప్రమత్త పర్యవేక్షణకొనసాగిస్తూ, మహిళలుఎలాంటివేధింపులకుగురైనాతక్షణం 8712670312 నంబర్‌కుకాల్,చేయాలనిజిల్లాఎస్పీసూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూగత నెలలో షీ టీమ్ చేసిన కార్యకలాపాలు జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెలలో షీ టీమ్ చేపట్టిన పనితీరు వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు 18అవగాహనకార్యక్రమాలతో యువతులు, పాఠశాల కళాశాల ల విద్యార్థినులు, చట్టాలు, భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియాలపై అవగాహన,గుడుటచ్%-%బ్యాడ్,టచ్,సెల్ఫ్,డిఫెన్స్, టీ-సేఫ్,డయల్ 100 వంటి అంశాలపై చైతన్యం




కల్పించారు. 93హాట్‌స్పాట్,తనిఖీలురద్దీప్రదేశాలు,విద్యాసంస్థలు,పబ్లిక్ ఏరియాల్లో విస్తృతపర్యవేక్షణచేపట్టడం జరిగింది. 08పిటిషన్లు స్వీకరణసమస్యలు,ఫిర్యాదులు నమోదు చేసి తక్షణమే స్పందించారు. 08ఈ-పెట్టీకేసులునమోదువేధింపులకుపాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవడమైనది 08 ం రెడ్ హ్యాండెడ్ సంఘటన స్థలంలోనే పట్టుకుని చట్టపరంగా చర్యలుతీసుకోవడమైనదనిజిల్లాఎస్పీతెలియజేశారు08 కౌన్సిలింగ్‌లునిందితులకు కుటుంబ సభ్యులసమక్షంలోకౌన్సిలింగ్,నిర్వహించారనీ జిల్లా ఎస్పీ తెలిపారు.వేధింపులకుకఠినచర్యలు తప్పవు జిల్లా ఎస్పీమహిళలు, బాలికలను వేధిస్తున్నఎవరైనావ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడంలోఎలాంటి రాజీఉండదనిజిల్లాఎస్పీ హెచ్చరించారు.శాంతియుత,భద్రతవాతావరణం కల్పించడం కోసం షీటీమ్,నిరంతరం అప్రమత్తంగాఉంటుందనిజిల్లాఎస్పీపేర్కొన్నారుఎప్పుడుసహాయంకావాలన్నా షీ టీమ్ మీతోనే ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.షీటీమ్,హెల్ప్‌లైన్,8712670312 ఆపదలోఉన్న మహిళలు నిర్భయంగా కాల్,చేయాలనిజిల్లాఎస్పీ మహిళలకువిజ్ఞప్తి చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02
డిసెంబర్2025



# అయ్యప్ప స్వాముల అన్నదానానికి విరాళం అందజేసిన ఎన్నారై...... మాలే సతీష్ రెడ్డికి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా:డిసెంబర్:01 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ రామాలయంలో అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసిన ఎన్నారై మాలే సతీష్ రెడ్డిని శాలువాలతో సన్మానించిన హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ బండి సాయి ప్రశాంత్, కాంగ్రెస్ మండల పార్టీమండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కార్యక్రమంలో గురుస్వామి మేడేపల్లి మోహన్ రావు,వర్కాల సుధాకర్ రెడ్డి,రిమ్మలపూడి రామకృష్ణ,ఆంజనేయులు, మంద నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....



# సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన జిల్లా ఎస్పీ...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగేందుకు ప్రతి ఒక్కరి సహకారం కీలకం.పెద్దవూర, హాలియా, పులిమామిడి గ్రామాల్లో ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం...గ్రామాల్లో విభేదాలకు తావు ఇవ్వకుండా కలిసిమెలిసి ఉండాలి.గత ఎన్నికల్లో గొడవలు సృష్టించిన వారిని ఇప్పటికే బైండోవర్ చేసినట్లు స్పష్టంసమస్యకారులపై ప్రత్యేక నిఘా మళ్లీ గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.నగదు, మద్యం, ఉచితాల పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంది. పట్టుబడితే కేసులు నమోదు..ఎన్నికల నియమావళి ఉల్లంఘన సహించేది లేదని హెచ్చరిక.ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



# డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కృషి చేస్తున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సమస్యలను స్వయంగా పరిశీలించినట్లు, అవి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎమ్మెల్యే సహకారంతో దశలవారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న యూజీడీ పనులను, సీసీ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఆహ్లాదకరమైన, శుభ్రమైన వాతావరణం కోసం అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారిగా పూర్తి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీల గార్డెన్ కాలనీ అధ్యక్షులు ఫణికుమార్, అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, విశ్వనాథ్, జగదీష్, జెష్వంత్, ప్రసాద్, కేశవ్ ప్రసాద్, బుచయ్య, శ్వేత, శాంతి ప్రియ, చేతన్, గోపాల్, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 35 కంప్యూటర్ల సరఫరా డిసెంబర్ 4లోగా దరఖాస్తులు ఆహ్వానం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు 35 కంప్యూటర్లను సరఫరా చేయడానికి ఆసక్తి గల సరఫరాదారుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంప్యూటర్ సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను డిసెంబర్ 4లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అవసరమైన అర్హతలు, నిబంధనలు మరియు ఇతర సాంకేతిక వివరాల కోసం సెక్టోరల్ అధికారి సిహెచ్. మల్లేష్ గౌడ్‌ను 9959262737 నంబర్‌లో సంప్రదించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి




ప్రజాగొంతుక( పాపన్నపేట డిసెంబర్ 1)పాపన్నపేట మండలంలో ఈనెల 11న జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎన్నికలలో ఎవరైనా కోడ్ ను ఉల్లంఘించిన, అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు . ప్రజలు అధికారులకు సహకరించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ కోరారు. అలాగే ఓటర్లను మభ్య పెట్టేందుకు అభ్యర్థులు డబ్బులు, మద్యం పంపిణీ చేసే చట్టరితే నేరమని అన్నారు. ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి కొత్తపల్లి విద్యార్థుల ఎంపిక




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: సెయింట్ మేరీస్ పాఠశాల కొత్తగూడెంలో నిర్వహించిన 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025 జిల్లా స్థాయిలో జరిగిన ప్రదర్శనలో పాల్గొని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూణెం నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నాడు దుమ్ముగూడెం మండలం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ నవంబర్ 25, 26, 27 తేదీలలో కొత్తగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో కొత్తపల్లి విద్యార్థులు పాల్గొని, వాటర్ కన్జర్వేషన్ మరియు మేనేజ్మెంట్ విభాగంలో శ్రీరామ్ 9వ తరగతి విద్యార్థి ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపిక అవ్వడం జరిగిందని, అలాగే సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో యశ్వంత్ సాయి తొమ్మిదవ తరగతి విద్యార్థి ద్వితీయ బహుమతి పొందడం జరిగిందని అన్నారు. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్లుగా నాగేశ్వరరావు ప్రతాప్ రామ్ దాస్, మరియు రజిత స్ఫూర్తినిస్తూ వారు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యేవిధంగా సూచనలు సలహాలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి హరికృష్ణ, చెన్నారావు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెసులో చేరికలు కాళీ అవుతున్న కారు కార్యకర్తలు..

కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న ముజాహిద్ పూర్ బిఆర్ఎస్ కార్యకర్తల చేరికల పరంపర.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరికలు కొనసాగుతున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సమక్షంలో చేరికలు.ముజాహిద్పూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్.వెంకటయ్య జిల్లా నాయకులు,ముసలి అంజలయ్య,ఎండి నశిరుద్దీన్,సందని విష్ణు,వీరపురం నరసింహులు మాజీ వార్డ్ నెంబర్,బిజెపి నుండి గుండ శ్రీనివాస్ తో పాటు 20 మంది బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, గ్రామ అధ్యక్షులు షార్ఫుద్దీన్,ఉప అధ్యక్షులు వేముల రాములు,సోషల్ మీడియా భీం భాస్కర్,యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం,మాజీ వార్డు సభ్యులు గుండా బాలకృష్ణ,వెంకటేష్,బోయిని కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.



# సైబరాబాద్‌లో న్యూఇయర్ ఈవెంట్ల కుముందస్తుఅనుమతులుతప్పనిసరి

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 01 (ప్రజాగొంతుక) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రాబోయే నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని డిసెంబర్ 31, 2025 న వివిధ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు నిర్వహించదలచిన కార్యక్రమాలకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరి అని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఈవెంట్లు నిర్వహించదలచిన నిర్వాహకులు 21.12.2025లోపు తప్పనిసరిగా %ఎఎఎజూఎర్.వశ్రీఖఅస్త్రుఖ్రు.స్త్రశీజ%.ఇన్ వెబ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. టికెట్‌తో జరిగే న్యూ ఇయర్ ఈవెంట్లకు కమర్షియల్ / టికెటెడ్ ఈవెంట్స్ ఫారం, టికెట్ లేని ఈవెంట్లకు నాన్ కమర్షియల్ / నాన్ టికెటెడ్ ఈవెంట్స్ ఫారంను ఎంపిక చేసుకోవాలని, 21.12.2025 తర్వాత సమర్పించిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణలోకి తీసుకోరని తెలిపారు. ఈ సందర్భంలో నిర్వాహకులు తమ ఈవెంట్లను చట్టబద్ధంగా, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని నిర్వహించాలని సూచించారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ నుంచి 100 మంది సిపిఎం లో చేరిక...



పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరిక...... ఆలేటి బిందు నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01 నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఆలగడప గ్రామంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ కు చెందిన 100 మంది సోమవారం రాత్రి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి పేద ప్రజలు అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం రాజులేని పోరాటాలు నిర్వహిస్తుందని ఏనాడు పదవుల కోసం ఆశించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. పేద ప్రజలు సిపిఎం పార్టీకి అండగా నిలిచి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సిద్ధాంతాలను యువత మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.సమాజ మానవాళికి ఎర్రజెండనే ప్రత్యామ్యామని యువకులు చైతన్యవంతులై సిపిఎం పార్టీని బలపరచాలని కోరారు. సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరా ఆలేటి బిందు పేద ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ సిద్ధాంతాలను నచ్చి తనతోపాటు తన కుటుంబం బంధువులు గ్రామంలోని యువకులు మహిళలు వందమందికి పైగా సిపిఎం పార్టీలో చేరినట్లు బీటెక్ చదివిన విద్యార్థి ఆలేటి బిందు తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు సిపిఎం పార్టీ చేస్తున్న ఉద్యమాలు ఎంతో గొప్పవి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం పేద ప్రజలపై ఉందని చెప్పారు. ఆలగడప గ్రామ సర్పంచ్గా తాను బరిలో నిలుస్తున్నానని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఆమె తో పాటు పూసపాటి నాగేందర్, పెద్ద పంగ మహేష్, మంద మహేష్, కొత్తపల్లి ఎల్లయ్య, కొత్తపల్లి శ్రీను, తోకల కోటయ్య, యార సుందరి, ఇంద్రపల్లి మధు, మీసాల వినోద్, యారం నాగరాజు మరి కొంతమంది చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పట్టిం రామచంద్రయ్య, పట్టేటి వెంకటయ్య, భాషబోయిన పాపయ్య, పి వెంకటయ్య, గండెల శ్రీను, నాగేందర్, రామదాసు, వెంకటనారాయణ, సైదాచారి, ఇంద్రపల్లి సీమోను తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా

# చేపట్టండి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జిల్లాపంచాయతీ కార్యాలయంలో జరిగిన పోలింగ్ కేంద్రాల ర్యాండమైజెషన్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆయన అధికారులు, సిబ్బందికి ముఖ్య సూచనలు జారీ చేశారు.పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బంది కేటాయింపు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల వివరాలు ఆలస్యం లేకుండా వెంటనే ఆన్‌లైన్ టి-యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి సకాలంలో ప్రోక్యూర్ చేసి, ప్రతి మండల కేంద్రానికి సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను దిశానిర్దేశం చేశారు.ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ తప్పనిసరిగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన స్పష్టంగా తెలిపారు. మండల కేంద్రాలకు అవసరమైన సంఖ్యలో బ్యాలెట్ బాక్సులను త్వరితగతిన పంపిణీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







# శ్రీపాద ఎస్.డి.ఆర్ భూ సేకరణ పనులు వారం లోపు పూర్తిచేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ కార్యకలాపాలను వచ్చే వారంలోపే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో శ్రీపాద ఎస్.డి.ఆర్, జాతీయ రహదారి భూ సేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంచిర్యాల%-%వరంగల్ నాలుగు లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవేలో భాగంగా మంథని వద్ద నిర్మాణం జరుగుతున్న శ్రీపాద ఎస్.డి.ఆర్ ప్రాజెక్టుకు భూసేకరణ కీలక దశగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న భూమి సేకరణ, వివాదాలను వారంలోపు పరిష్కరించి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు పురోగతిలో ఆటంకాలు రాకుండా భూ సర్వే పనులను తక్షణం పూర్తిచేయాలని పేర్కొన్నారు.ప్రజలతో సమన్వయం, ఫీల్డ్ స్థాయి పరిశీలనలు, అవసరమైన పత్రాల పరిశీలనను వేగంగా పూర్తి చేస్తే ప్రాజెక్టు పనులు మరింత పారదర్శకంగా కొనసాగుతాయని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాల్లో జాతీయ రహదారి నిర్మాణం ప్రధాన పాత్ర పోషిస్తుందని, అందువల్ల అధికారులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సమీక్ష సమావేశంలో జాతీయ రహదారి శాఖ అధికారులు, భూ సేకరణ అధికారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ...
# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు

ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 10 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటిని సరిగ్గా చేసేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తే, వీటికి హాజరు కాని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో వెంటనే సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.



# మండల కమిటీ ఆధ్వర్యంలో, సిద్ధారం సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణరావు ఎంపిక:

సత్తుపల్లి డిసెంబరు 1. ప్రజా గొంతుక న్యూస్ సిద్ధారం గ్రామపంచాయతీ, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మండల పరిధిలోని, గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో, సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామంలో ఎన్నికల హడావుడి సందడి మొదలైంది. పంచాయతీ ఎన్నికలు జరగను నేపథ్యంలో, సర్పంచ్ అభ్యర్థిగా తోటకూర లక్ష్మణ్ రావు. ను, కాంగ్రెస్ నాయకులు సలగుళ్ల నరసింహారావు. శివ వేణు ఆధ్వర్యంలో,ఎంపిక చేశారు, ఇందులో భాగంగా,కాంగ్రెస్ యొక్క అభివృద్ధి ఫలాలు, ప్రజలకు ప్రజల యొక్క అవసరాలు తెలుసుకొని తీర్చడానికి, ఎప్పుడు ముందుంటానని తెలియజేస్తూ,కాంగ్రెస్ యొక్క అభివృద్ధిని, తెలియజేస్తూ, ప్రజలం ప్రజల యొక్క మద్దతును పొందుతున్నారు. గ్రామ పంచాయతీలు రాజకీయం రసవత్వంగా మారింది. కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని యువ కాంగ్రెస్ నాయకులు తెలియజేస్తున్నారు. వచ్చిన మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ నాయకులు. మట్టా చెన్నారావు గుత్త వసంతరావు మరిడి రామారావు గోలమూడి మధుబాబు గోలమూడి కృష్ణయ్య నక్క ఆదినారాయణ తాళ్ల రాజేంద్ర, తాళ్ల రాజేంద్ర. గద్దల రామకృష్ణ కొండ వినయ్ గద్దల హర్ష. సాధు వసంతరావు సాధు మాధవ్. సింగపూర్ సింగపూగు, అశోక్. తదితరులు యువకులు పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆకస్మిక తనిఖీలు అనధికార, అనర్హ వైద్య కేంద్రాలపై చర్యలకు ఆదేశాలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- షాద్‌నగర్ ప్రాంతంలో అక్రమంగా నడుస్తున్న ఆసుపత్రులు, క్లినిక్లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసి) సాయంత్రం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. కౌన్సిల్ చైర్మన్ డా. కె. మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డా. డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టగా, కౌన్సిల్ వైస్ చైర్మన్ డా. గుండగాని శ్రీనివాస్, సభ్యుడు డా. ఇమ్రాన్ అలీ నేతృత్వంలో బృందం పలు వైద్య కేంద్రాలను పరిశీలించింది.తనిఖీల్లో అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేస్తున్న పలువురిని గుర్తించారు. అలాగే కేవలం ఎంబిబిఎస్ అర్హతతోనే "ఎండి (జనరల్ మెడిసిన్ - లండన్)"గా పేర్కొంటూ స్పెషలిస్ట్‌గా ప్రాక్టీస్ చేస్తున్న ఒక వైద్యుడిని కూడా కౌన్సిల్ బృందం గుర్తించింది. అనధికార వైద్య కేంద్రాలు ఇవే కీర్తి పాలిక్లినిక్ %-% జి. బాలకృష్ణ, రాజు, వైద్య అర్హతలు లేకుండానే అల్లోపతి చికిత్సలు అందిస్తున్నట్లు నిర్ధారణ.బాలాజీ పాలిక్లినిక్ %-% వెంకటేశ్:అనుమతులు, అర్హతలు లేకుండా అల్లోపతి వైద్య సేవలు. గణేష్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ %-% భాస్కర చారి,ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో అనధికారంగా అల్లోపతి వైద్యం కొనసాగిస్తున్నట్లు గుర్తింపు.ఈ కేంద్రాల్లో విచ్చలవిడిగా ప్రమాదకరమైన స్టెరాయిడ్లు, పెయిన్ కిల్లర్లు, యాంటీబయాటిక్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.డిగ్రీ లేని స్పెషలిస్టుగా వ్యవహారంషాద్‌నగర్‌లోని ఏబీవీ హాస్పిటల్ నిర్వాహకుడు డా. ఆనంద్ కుమార్ చెట్టిపల్లి (అర్హత: ఎండి జనరల్ మెడిసిన్ - లండన్) అంటూ ఎన్ఎంసి గుర్తింపు లేని డిగ్రీతో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఒక ఎకో టెక్నీషియన్ ద్వారా 2డి ఎకో పరీక్షలు నిర్వహించి, కార్డియాలజిస్ట్‌గా నివేదికలకు సంతకం చేస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. ఈ వ్యవహారంపై డా. ఆనంద్ కుమార్‌కు నోటీసు జారీ చేసినట్లు, అలాగే సంబంధిత కేసులను టీజీఎంసీ ఎథికల్ కమిటీకి సిఫారసు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. 2డి ఎకో నిర్వహించిన టెక్నీషియన్‌పై కూడా ఎన్ఎంసి,టిఎంపిఆర్,చట్టాల ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజలకు కౌన్సిల్ విజ్ఞప్తిమెడికల్ కౌన్సిల్‌లో నమోదు చేసిన అర్హత కలిగిన వైద్యులను మాత్రమే ప్రజలు సంప్రదించాలని కౌన్సిల్ సూచించింది. గుర్తింపు లేని డిగ్రీలు, తప్పుడు అర్హతలతో నడుస్తున్న క్లినిక్లు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని హెచ్చరించింది. అనధికార స్కానింగ్, ఎకో సేవలు అందిస్తున్న వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. నకిలీ వైద్యులపై సమాచారం ఉంటే 9154382727 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరింది. ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా నకిలీ వైద్యులపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డా. గుండగాని శ్రీనివాస్ తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ నుండి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా....



పడిసిన బోయిన స్వప్న సైదయ్య నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:01 భారతీయ జనతా పార్టీ నుండి నల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంప సాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన పడిసిన బోయిన స్వప్న సైదయ్య ఆర్ఎస్ఎస్



నక్కవానిగూడెం సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన
## పోతుల వెంకటేష్ యాదవ్...



## మక్త భూపతి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కొమ్ము పవన్
# నామినేషన్ దాఖలు

ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది డిసెంబర్ 1)మెదక్ మండలం మక్త భూపతి గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా కొము పవన్ నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది.మక్త భూపతి పూర్ గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు భవిష్యత్తులో మక్త భూపతి పూర్ గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## ప్రజల ఆశీర్వాదంతో గ్రామాన్ని
# అభివృద్ధి చేస్తా....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఒక్క అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే సర్పంచిగా గెలిచి గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గిరబోయిన సుజన బాల సిద్ధులు పేర్కొన్నారు. సోమవారం రోజున గ్రామ నాయకులతో కలిసి పోచన్నపేట క్లస్టర్ వద్ద నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని, మీరు వేసే ఒక్క ఓటుతో అభివృద్ధికి నాంది పలికినట్టు అవుతుందని, మీ ఆశీర్వాదమే గ్రామ అభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి, ప్రభుత్వంతో పోరాటం చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళపల్లి కృష్ణమూర్తి, పిట్టల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం02 డిసెంబర్2025



# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలంలోని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చింతల వెంకటయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ద్వేయంగా గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఒకసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని చింతల వెంకటయ్య గ్రామస్తులనుకోరారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం...

## సర్పంచ్ అభ్యర్థిగా పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి నామినేషన్ దాఖలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని చినరామచర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరఫున పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పిన్నింటి కావ్య శ్రీ కు మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, రహదారులు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో పిన్నింటి పిన్నింటి కావ్య శ్రీ బాపిరెడ్డి నామినేషన్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రామని అభివృద్ధి చేసిచూపిస్తా ఆశీర్వదించండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పైసా రాజా శేఖర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్తూ బ్రహ్మరథం పట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే గ్రామంలో పుట్టి పెరిగా గ్రామ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాను గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధికి కృషి తోడ్పడతానని గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఇసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని పైసా రాజశేఖర్ గ్రామస్తులనుకోరారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా....

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన జంగిటి సంగీత, విద్యానాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని , పడమటి కేశవాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరఫున జంగిటి సంగీత, విద్యానాథ్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యానాథ్‌కు మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం జంగిటి సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, రహదారులు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో జంగిటి సంగీత, విద్యానాథ్ నామినేషన్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# పూర్మ భార్గవి దయాకర్ రెడ్డి

## సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు.....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండలం,గోపాల్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పూర్మ భార్గవి దయాకర్ రెడ్డి పేరును జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వాంతి, జనగామ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, గ్రామ ప్రజల నిర్ణయం మద్దతుతో ప్రకటించారు. ఈ సందర్భంగా పోచన్నపేట గ్రామ క్లస్టర్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఆశీర్వదిస్తే గోపాల్ నగర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందే విధంగా ముందుండి నడిపిస్తానని, ప్రతి ఇంటికి వెళ్లి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి ప్రభుత్వం నిధులు తీసుకొచ్చి సమస్యలు లేకుండా చేయడమే తన లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్వాల నర్సింగరావు...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్వాల నర్సింగరావుకు జనగామ డిసిసి అధ్యక్షులు లకవత్ ధన్వంతి, జనగామ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీల నిర్ణయం మద్దతుతో బచ్చన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్వాల నర్సింగరావు ను అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ మద్దతు, ప్రజల ఆశీర్వాదం తో సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుండి ప్రజల కష్టాలు తీసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కొమ్మూరి ప్రతాపరెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలతో కలిసి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని తెలియజేశారు.